GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 212 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం : మార్చి 15-2024 | పేజీలు : 3

## న్యాయ రాజధానికి మంచి జరగాలి: సీఎం జగన్



**టీ మీడియా, మార్చి 14, కర్నూలు:**
కర్నూలులో హైకోర్టు పెడతామని ఇది వరకే చెప్పామని.. ఆ మాటకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం జిల్లాలో నేషనల్ లా యూనివర్సిటీ భూమి పూజ.. భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 'శ్రీబాగ్ ఒడంబడికలో భాగంగా ఈ ప్రాంతానికి సరైన న్యాయం జరిగేందుకు నేషనల్ లా యూనివర్శిటి దోహదపడుతుంది. హైదరాబాద్‌కు రాజధానిని తరలించే సమయంలోనూ హైకోర్టు ఏర్పాటు చెయ్యాలని తీర్మానించారు. కర్నూలులో హైకోర్టు పెడతామని ఇది వరకే చెప్పాం. నేషనల్ లా యూనివర్శిటి నిర్మాణానికి అడుగులు వేగంగా పడాలని కోరుకుంటున్నాను. రూ.1000 కోట్లతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం.ఈ యూనివర్సిటీతో పాటు న్యాయపరమైన అంశాలకు సంబంధించిన ఏపీ లీగల్ మెట్రాలాజికల్ కమిషన్, లేబర్ కమిషన్, వ్యాట్ అప్పిలేట్ కమిషన్, వక్ఫ్ బోర్డ్, మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు కానున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. వీటి వల్ల ఈ ప్రాంతానికి మంచి జరగాలని కోరుతున్నాను' అని వ్యాఖ్యలు చేశారు.

# 'ఇఫ్తార్' కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత



- మొదటి శుక్రవారం రోజునే ఏర్పాటు చేశాం
- రంజాన్ ఏర్పాట్లకు నిధుల కొరత లేదు
- మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2263 కోట్లు
- డిప్యూటీ సిఎం మల్లు బట్టీవిక్రమార్క

**టీ మీడియా, మార్చి 14, హైద్రాబాద్ బ్యూరో :**
రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్‌కు అత్యంత ప్రాధన్యత ఇస్తున్నదని, అందుకనే మొదటి శుక్రవారం రోజున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రంజాన్ ఏర్పాట్లకు నిధుల కొరత లేదన్నారు. నెల 15 న ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. బందోబస్తు, పార్కింగ్, విద్యుత్తు, మెడికల్, వాటర్ సరఫరా, ప్రోటోకాల్, రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఏలాంటి లోపాలు తలెత్తకుండ అధికారులందరు సమన్వయంతో పని చేయాలని, ఎవరికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ, పోలీస్, సమాచార శాఖ, జి.హెచ్.యం.సి, ఆర్ అండ్ బి, విద్యుత్ , వాటర్ బోర్డ్ , అగ్నిమాపక శాఖ తదితర శాఖలు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. పవిత్ర రంజాన్ మాసంలో తొలి శుక్రవారం రోజున ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వంకు మైనార్టీల పట్ల ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నదని అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖకు ప్రభుత్వం రూ.2263 కోట్లను బడ్జెట్ లో కేటాయించిందని అన్నారు. గడిచిన మూడు నెలలో మైనారిటీల సంక్షేమానికి రూ.478.56 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాన్సెప్ట్ తరలోనే రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. అద్దె భవనాల్లో నడుస్తున్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను సొంత భవనాల్లో నిర్మించేందుకు స్థలాలను సేకరించాల్సిందిగా ఆదేశించామని ఆయన తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖలో మొత్తం ఐదు చైర్మన్ పోస్టులు నియమించడంతో పాటు హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో లైన్ , మీర్-ఆలమ్‌లో కేబుల్ వంతెనను నిర్మించేందుకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో ముస్లీమ్ సోదరులు నమాజ్ చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇఫ్తార్ లో పాల్గొనే ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, త్రాగు నీరు, మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లాహ్ హుస్సేనీ, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ , క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపాక్ జాన్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, జి.హెచ్.యం.సి కమీషనర్ రోనాల్డ్ రోస్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ హనుమంత రావు, నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ , మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్, కాంతి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోసం కాదు.. మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చా :పవన్ కల్యాణ్



**టీ మీడియా, మార్చి 14, మంగళగిరి:**
అధికారం కోసం కాదు.. మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ' '150 మందితో జనసేనను ప్రారంభించాం.. ఇవాళ 6.50 లక్షల మంది క్రియాశీలక కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. ఒక ఆశయం కోసం వచ్చిన వాణ్ని ఓడిపోతే శూన్యమనిపించింది. అన్యాయం జరిగితే సగటు మనిషి తిరగబడేలా ధైర్యం ఇచ్చేందుకు వచ్చా. ఇంకెవరూ బతక్కూడదు.. మా గుంపే బతకాలనుకుంటే కుదరదు. వైసిపి, జగన్‌పై నాకు వ్యక్తిగతంగా ద్వేషం లేదు. కానీ, మమ్మల్ని తొక్కేస్తామంటే.. మేము తొక్కేస్తాం. అని పవన్ అన్నారు.

**పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ పోటీ :**
కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు పవన్ స్వయంగా వెల్లడించారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉందని, ప్రస్తుతానికి ఎంపీగా పోటీ చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు.

### జమిలీ ఎన్నికల నిర్వహణపై...

# కోవింద్ కమిటీ ఏకాభిప్రాయం..



**టీ మీడియా, మార్చి 14, న్యూఢిల్లీ:**
జమిలీ ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేసింది. గురువారం ఆ రిపోర్టును రాష్ట్రపతి ముర్ముకు అందజేశారు. ఆ రిపోర్టులో ఏముందో ఓసారి పరిశీలిద్దాం. మొదటగా లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రామ్‌నాథ్ కోవింద్ ప్యానెల్ తెలిపింది. ఒకవేళ హంగ్ ఏర్పడితే అప్పుడు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఆ తర్వాత మరో అయిదేళ్లకు చెందిన తాజా ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని కోవింద్ ప్యానెల్ రిపోర్టులో పేర్కొన్నది. తొలిసారి జరిగే జమిలీ ఎన్నికలకు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీల కాల పరిమితి లోక్‌సభ ఎన్నికల తేదీ నాటికే ముగుస్తుందని రిపోర్టులో తెలిపారు. జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కమిటీ ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు రిపోర్టులో తెలిపారు. జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ప్లానింగ్ ఉండాలని, ఎన్నికలకు అవసరమైన ఎక్విప్మెంట్స్, సిబ్బంది, భద్రతా బలగాలను మోహరించాల్సి ఉంటుందని రిపోర్టులో పేర్కొన్నారు. సింగిల్ ఎన్నికల రోల్‌ను ఈసీ తయారు చేయాల్సి ఉంటుంది. ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు చెందిన ఓటరు ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుంది. జమిలీ ఎన్నికల నిర్వహణ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ ప్యానెల్ రిపోర్టులో చెప్పింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా భారతీయుల ఆశలు నిజం అవుతాయని పేర్కొన్నారు. జమిలీతో పరిపాలనా వ్యవస్థ వృద్ధి చెందుతుందని రిపోర్టులో తెలిపారు.

# సిఎఎను వెనక్కి తీసుకోబోం

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



**టీ మీడియా, మార్చి 14, న్యూఢిల్లీ :**
వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)ని వెనక్కి తీసుకోబోమని, కచ్చితంగా అమలు చేసి తీరుతామని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఆయన పలు ఇంటర్వ్యూల్లో కూడా చెప్పారు. గురువారం ఓ మీడియా ఛానెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. పౌరసత్వ సవరణ చట్టం అమలుకు మైనారిటీలు లేదా ఇతర వర్గాలు భయపడవద్దని, ఎవరి పౌరసత్వాన్నీ తీసివేయడానికి చట్టంలో ఎటువంటి నిబంధన లేదని అన్నారు. సిఎఎ ఎప్పటికీ వుపసంహరించబడదని, దేశంలో భారత పౌరసత్వాన్ని పొందడమనేది ప్రభుత్వ సార్వభౌమ నిర్ణయమని, దాని మేము ఎప్పటికీ రాజీపడము. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వచ్చిన హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, క్రైస్తవులు, పార్సీ శరణార్థులకు హక్కులు, పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే సిఎఎ అని అమిత్‌షా అన్నారు. కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయడంలో విఫలం కాలేవు. ఇది కేంద్ర ప్రభుత్వ సమస్య అని, ప్రతిపక్షాలు తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా అన్నారు.

## రాజ్యసభ ఎంపీగా సుధా మూర్తి ప్రమాణ స్వీకారం



**టీ మీడియా, మార్చి 14, న్యూఢిల్లీ:**
ఇన్‌ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి భార్య సుధా మూర్తి గురువారం రాజ్యసభ ఎంపీగా ప్రమాణ స్వీకారంచేశారు. రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ తన ఛాంబర్‌లో ఆమె చేత ప్రమాణం చేయించారు. లీడర్ ఆఫ్ ద హౌజ్ పీయూష్ గోయల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుధా మూర్తి వయసు 73 ఏళ్లు. ఇన్‌ఫోసిస్‌లో మాజీ చైర్మెన్‌గా చేశారు. అనేక పుస్తకాలు రాశారామె. ఎక్కువగా చిన్న పిల్లలపై పుస్తకాలు రాశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గత శుక్రవారం రాజ్యసభకు సుధామూర్తిని నామినేట్ చేశారు. కన్నడ, ఆంగ్ల సాహిత్యంలో అనేక రచనలు చేశారు. సాహిత్య అకాడమీ బాల్ సాహిత్య పురస్కార్ అందుకున్నారు. 2006లో ఆమెకు పద్మశ్రీ అందజేశారు. 2023లో పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. టెల్కో కంపెనీలో పనిచేసిన తొలి మహిళా ఇంజినీర్‌గా సుధామూర్తికి గుర్తింపు ఉన్నది. ఇన్‌ఫోసిస్ మొదలుపెట్టేందుకు తన ఎమర్జెన్సీ ఫండ్ నుంచి ఆమె పదివేలు తీసి భర్తకు ఇచ్చారు. ఇప్పుడు ఆ కంపెనీ విలువ సుమారు 80 బిలియన్ల డాలర్లు. సుధా మూర్తి కుమార్తె అక్షత .. బ్రిటీష్ ప్రధాని రిషి సునాక్‌ను పెళ్లి చేసుకున్నారు.

## డిప్యూటీ సీఎం డీకే తో మాజీ మంత్రి మల్లారెడ్డి భేటీ

**టీ మీడియా, మార్చి 14,కర్ణాటక :**డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి భేటీ అయ్యారు. దీంతో మల్లారెడ్డి పార్టీ మారతారనే వార్తకు బలం చేకూరుతోంది. ఆయన తనతో పాటు కుమారుడు భద్రారెడ్డిని కూడా తీసుకువెళ్లారు. గత కొన్నిరోజులుగా ఆయన పార్టీ మారతారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలను ఆయన ఖండిస్తూ వస్తున్నారు,క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరేలా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆయన ఉవ్విళ్లూరుతున్నా.. రాష్ట్ర నేతలు ఎవరూ ఆయన రాకను స్వాగతించేలా కనపడటం లేదు. దీంతో ఆయన ఢిల్లీ వయా కర్ణాటకగా రాజకీయం నెరుపుతున్నట్లు కనిపిస్తోంది. మల్లారెడ్డి అంటే మైనంపల్లికి పొసగదు. ఈ నేపథ్యంలో ఆయన రాకను మైనంపల్లి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డిని గతంలో తీవ్రస్థాయిలో మల్లారెడ్డి విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అయితే పని అయ్యేట్టు లేదని.. ఇక డైరెక్టుగా పైనుంచి రావలన్న ఆలోచనతో మల్లారెడ్డి ఉన్నట్టుగా తెలుస్తోంది.



## ఏపీ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తుల ప్రమాణం



**టీ మీడియా, మార్చి 14, అమరావతి:**
ఏపీ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు గురువారం ప్రమాణం చేశారు. జస్టిస్ బప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి, జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జున రావులతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తులుగా ప్రమాణం చేయించారు.ఈ మేరకు గురువారం రాష్ట్ర హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో ఇరువురు న్యాయమూర్తులతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. కాగా, వీరిద్దరూ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తూ న్యాయమూర్తులుగా నియమించబడ్డారు. ఈ ప్రమాణ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావు, ఏపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకి రామిరెడ్డి, రిజిస్ట్రార్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖలో కలకలం

- ముగ్గురు తహశీల్దార్ల పై వేటు
- గజ్వేల్ తహసీల్దార్ శ్రీనివాస్? అరెస్ట్

**టీ మీడియా, మార్చి 14, కరీంనగర్:**
సమీపంలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మ్యూటేషన్ విషయంలో గజ్వేల్ తహసీల్దార్ శ్రీనివాస్?ను పోలీసులు అరెస్ట్ చేశారు. కొత్తపల్లి తహసీల్దార్‌గా ఉన్న సమయంలో ఆయనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు నమోదు అయింది. మరోవైపున వీణవంక తహసీల్దార్ తిరుమల్ రావుపై సస్పెన్షన్ వేటు పడింది. అమెరికాలో నివసిస్తున్న వారి పట్టాదారుతో సంబంధం లేకుండానే భూ విక్రయాలకు సంబంధించిన వ్యవహారంలో ధరణిలో పేరు మార్పిడి చేశారు. దీంతో ఆపరేటర్ పై నమ్మకం ఉంచి తాను తొందరపడి ఇలా చేశానన్నారు తిరుమల్ రావు. బాధ్యులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వీణవంక తహసీల్దార్ తిరుమల్ రావుపై ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో సంచలన విషయాలు వెలుగులోకి



వచ్చాయి. అయితే అంతకు ముందే వీణవంకలో ఓ గ్రామానికి చెందిన ఫ్యామిలీకి మెంబర్టిఫికెట్ ఇచ్చిన సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.ఇక్కడ పనిచేస్తున్న ధరణీ ఆపరేటర్ పై కూడా అధికారులు అట్రాసిటీ కేసు నమోదు చేస్తున్నారు. వీణవకం తహసీల్దార్ తో చోటు చేసుకున్న ఈ పరిణామాలపై సీరియస్ అయిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి రెవెన్యూ సిబ్బందిపై బదిలీ వేటు వేశారు. తాజాగా జమ్మికుంట తహసీల్దార్ రజినిపై ఆదాయానికి మించిన ఆస్తుల విషయంలో కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు చోట్ల తనిఖీలు జరిగాయి. ఉదయాన్నే కెఎల్ఎన్ రెడ్డి కాలనీకి చేరుకున్న ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించి వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆస్తులకు సంబంధించిన డాక్యూమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు తహసీల్దార్లపై వేటు పడడంతో కరీంనగర్ జిల్లా చుట్టుపక్కల ఉన్న గ్రామాల రెవెన్యూ అధికారుల్లో ఆందోళన చోటు చేసుకుంది. ఈ వరుస ఘటనలతో కరీంనగర్ జిల్లా పరిధిలో అసలేం జరుగుతోంది అన్న చర్చ కూడా మొదలైంది.

# ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా ఎన్నికలు




**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :** ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు నిపక్షపాతంగా బాధ్యతలతో విధులు నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి హాల్లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సంసిద్ధత పై జిల్లా ఎస్పి రక్షిత కే మూర్తి కలిసి నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారులు. ఎస్ ఎస్. టి/ ఎఫ్ ఎస్ టి బృందాలు పోలీస్ అధికారులు తదితర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ బాధ్యత పై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ప్రసంగిస్తూ ఎన్నికల షెడ్యూలు నిలబడిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వస్తుందని నోడల్ అధికారులతో పాటు ప్రతి సిబ్బందికి వారి కేటాయించిన విధులను బాధ్యత రహితంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది తెలిసి తెలియక చేసే తప్పులకు సైతం అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. అందరూ భారత ఎన్నికల సంఘం( ఈ సి ఐ) నిబంధనలకు అనుగుణంగా నిపక్షపాతంగా పారదర్శకంగా పనిచేయాలని చెప్పారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే తొలి 24, 48, 72. గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక నోడల్ అధికారికి సంబంధించిన విధులు వారి బాధ్యతలను వివరిస్తూ ప్రొజెక్టర్ పై చూపిస్తూ అవగాహన కల్పించారు. శాంతి భద్రతల సమస్యలు లేవనెత్తగా కుండ పటిష్టమైన ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం వేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు. ఓటు ప్రాధాన్యత ఓటు హక్కు పై స్వీప్ ఆక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు అమలు సి. విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాల వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈవీఎంల తరలింపు అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టార్ అధికారులకు వాహనాల కేటాయింపు. పోలింగ్ సిబ్బంది కి కావలసిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు.

జి. పి. ఎఫ్ ట్రాక్కింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు షెడ్యూల్ వన పడిన తర్వాత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగతంగా రాజకీయ సంబంధిత వినియోగించుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం గాని చేయవద్దని అది ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తుందని అన్నారు. ఎన్నికల క్యాంపస్ రాజకీయ సమావేశాలను ఎస్. ఎస్. టి . ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో దీవించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకొని అభివృద్ధి పనులను మొదలు పెట్టడానికి వీలులేదని సూచించారు. నోడల్ అధికారులు అందరికీ జాయింట్ కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారులు పర్యవేక్షిస్తారని ఎన్నికల సంబంధిత కార్యకలాపాలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నిల విధుల్లో నిర్లక్ష్యం వహించడం బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగమీ%శీ%చబ దుతుందని అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందనిన్నరు. ఎన్నికల భాగంగా పౌరుల నుంచి మొబైల్ యాప్ ద్వారా కాపీ ఇతర మాధ్యమాల ద్వారా కానీ వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకోవాలని రిపోర్టు సమర్పించాలని సూచించారు.

ఈ సందర్భంగా అధికారులందరికీ సీ. విజల్ ఈ ఎస్ ఎం. ఎస్. ఎన్ ఆర్ అప్లికేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వనపర్తి జిల్లా ఎస్పీ కే రక్షిత కే మూర్తి ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ అంశాలలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా బెల్టు షాపుల విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి ఎన్నికల విధులు విపక్ష పాతంగా జాగ్రత్తగా పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్, వనపర్తి జిల్లా లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వనపర్తి జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ ఎం నాగేష్, వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి జిల్లా కలెక్టర్ సి సెక్షన్ అధికారి రమేష్ రెడ్డి, డిఎస్ ఓ నవీన్, వనపర్తి రెవెన్యూ డివిజన్ అధికారి పద్మావతి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, ప్లే ఇంగ్ సర్వ లెన్స్, విజిలెన్స్, వీడియో బృందాలు అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇసుక ధరను నియంత్రించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

- ఏపి హైకోర్టు

**టీ మీడియా, మార్చి 14, అమరావతి:**





సామాన్య ప్రజలకు ఇసుక ధర అందుబాటులో ఉండేందుకు చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే అంటూ హైకోర్టు పేర్కొంది.సామాన్యులకు ఇసుక ధర భారీగా పెరగడం కారణంగా అందుబాటులో ఉండట్లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాజాగా ఆందోళన వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి రాష్ట్రంలో ఇసుక ధర బంగారంతో పోటీ పడుతోందని వ్యాఖ్యానించింది. ఇందుకు సంబంధించి మైనింగ్ అనుమతులు తీసుకున్న సంస్థలు అధిక ధరలు వసూలు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందంటూ ప్రభుత్వాన్ని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. కేవలం 5 ఎకరాల్లో అనుమతులు తీసుకొన్నవారు. ఏకంగా 50 ఎకరాల్లో అక్రమంగా ఇసుకను తవ్వేస్తున్నారని తెలిపింది. అసలు ఇసుక రీచ్‌ల్లో ఏం జరుగుతుందో అధికారులకు ఏమి తెలియడం లేదని హైకోర్టు పేర్కొంది. ఇసుక తరలింపు, తవ్వకంపై మైనింగ్ అధికారులు పూర్తిగా నియంత్రణ కోల్పోయారంటూ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఇకపోతే అసలు ఇసుక ధరను ఏవిధంగా నిర్ణయిస్తున్నారని, అలాగే ఇసుక ధరను నియంత్రించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నలు సంధించింది కోర్టు. ప్రజలకు తక్కువ ధరకు ఇసుకను ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద సరైన యంత్రాంగం లేదని ఇందు మూలంగా పేర్కొంది. ఇది వరకు లారీ ఇసుక రూ. 5 వేలను కాస్త ఇప్పుడు రూ. 20 నుంచి 30 వేల రూపాయలకు అమ్ముతుండడం పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందుగా ఇసుక అధిక ధరల నుంచి సామాన్యులను ఎలా కాపాడుతారో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వ అధికారులను ఆదేశించింది.

# కేంద్ర ఎన్నికల సంఘంలో ఇద్దరు కమిషనర్ల నియామకం

**టీ మీడియా, మార్చి 14, న్యూఢిల్లీ :**




కేంద్ర ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కొత్త కమిషనర్లను నియమించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించారు. ఈ మేరకు సెలక్షన్ కమిటీ సంబంధించి ఎంపిక ప్రక్రియను చేపట్టింది. కాగా ఫిబ్రవరి నెలలో ఎన్నికల కమిషనర్ అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ చేయగా, ఇటీవల అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అరుణ్ కుమార్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కూడా ఆమోదించారు. దీంతో రెండు ఎన్నికల కమిషనర్ పోస్టులు ఖాళీ అయ్యాయి. తాజాగా ఆ పదవులనే భర్తీ చేశారు.దేశంలో మరికొద్ది రోజుల్లోనే లోక్‌సభ ఎన్నికలు జరగాల్సి ఉంది. సాధారణంగా కేంద్ర ఎన్నికల సంఘంకు సంబంధించి ముగ్గురు సభ్యుల కమిషన్ ప్యానెల్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్‌లు ఉంటారు. రెండు కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో వెంటనే వాటిని భర్తీచేయాల్సి వచ్చింది. సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను కేంద్ర ఎన్నికల కమిషనర్లగా నియామకం అయ్యారు.



# 34 మందితో టీడీపీ రెండో జాబితా విడుదల

**టీ మీడియా, మార్చి 13, అమరావతి:**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుంటంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పీడు పెంచారు. ఇప్పటికే.. 94 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను విడుదల చేసిన చంద్రబాబు.. తాజాగా.. రెండో జాబితాను విడుదలచేశారు. గురువారం చంద్రబాబు 34 మందితో రెండో జాబితాను విడుదల చేశారు.

## టీడీపీ రెండో జాబితా లిస్ట్ ఇదే..

| నియోజకవర్గం పేరు | అభ్యర్థి పేరు |
|---|---|
| నర్సన్నపేట | బగ్గు రమణమూర్తి |
| మాడుగుల | పైలా ప్రసాద్ |
| గాజువాక | పల్లా శ్రీనివాస్ |
| చోడవరం | కే ఎస్ఎన్ఎస్ రాజు |
| ప్రత్తిపాడు | వరపుల సత్యప్రభ |
| రాజమండ్రి రూరల్ | గోరంట్ల బుచ్చయ్య చౌదరి |
| దెందులూరు | చింతమనేని ప్రభాకర్ |
| పెదకూరపాడు | భాష్య ప్రవీణ్ కుమార్ |
| గిద్దలూరు | అశోక్ రెడ్డి |
| రామచంద్రాపురం | వాసంశెట్టి సుభాష్ |
| కొవ్వూరు | ముప్పిడి వెంకటేశ్వర్ రావు |
| గోపాలపురం | మద్దిపాటి వెంకటరాజు |
| గుంటూరు పశ్చిమ | పిడుగురాళ్ల మాధవి |
| గుంటూరు తూర్పు | మహ్మద్ నజీర్ |
| గురజాల | యరపతినేని శ్రీనివాసరావు |
| కందుకూరు | ఇంటూరి నాగేశ్వరరావు |
| మార్కాపురం | కందుల నారాయణ రెడ్డి |
| ఆత్మకూరు | ఆనం రామనారాయణ రెడ్డి |
| కొవూరు (నెల్లూరు) | వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి |
| వెంకటగిరి | కురుగొండ్ల లక్ష్మి ప్రియ |
| కమలాపురం | పుత్తా చైతన్య రెడ్డి |
| ప్రొద్దుటూర | వరదరాజుల రెడ్డి |
| నందికొట్కూరు(ఎస్సీ) | గిత్తా జయసూర్య |
| ఎమ్మిగనూరు | జయనాగేశ్వర రెడ్డి |
| మంత్రాలయం | రాఘవేంద్ర రెడ్డి |
| పుట్టపర్తి | పల్లె సింధూరా రెడ్డి |
| కదిరి | కందికుంట యశోదా దేవి |
| మదనపల్లి | షాజహాన్ బాషా |
| పుంగనూరు | చల్లా రామచంద్రారెడ్డి |
| చంద్రగిరి | పులివర్తి వెంకటమణి ప్రసాద్ |
| శ్రీకాళహస్తి | బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి |
| సత్యవేడు | కోనేటి ఆదిమూలం |
| పూతలపట్టు డాక్టర్ | కలికిరి మురళీమోహన్ |
| గిద్దలూరు | అశోక్ రెడ్డి |

# పంజాబ్‌లో లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఆమ్ ఆద్మీ

**టీ మీడియా, మార్చి 14, పంజాబ్ :**



పంజాబ్‌లో 8 లోక్‌సభ స్థానాలకు ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేయనున్నది. ఆ 8 మంది సభ్యుల జాబితాను గురువారం విడుదల చేశారు. దీంట్లో అయిదు మంది ఆ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులే ఉన్నారు. అమఅత్‌సర్ నుంచి మంత్రి కుల్దీప్ సింగ్ ధాలివాల్, ఖద్దూర్ సాహిబ్ నుంచి లాల్‌జిత్ సింగ్ భుల్లార్, బఠిండా నుంచి గుర్మీత్ సింగ్ కుడియా, సంగ్రూర్ నుంచి గుర్మీత్ సింగ్ మీట్ హయర్, పాటియాలా నుంచి బల్బీర్ సింగ్ పోటీ చేయనున్నారు. ఫతేఘర్ సాహిబ్ సీటు నుంచి గురుప్రీత్ సింగ్ జీపీని రంగంలోకి దించారు. మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన ఆయన ఈమధ్యే ఆప్‌లో చేరారు. ఫరీద్‌కోట్ స్థానం నుంచి పంజాబీ నటుడు కరంజిత్ అన్మోల్ పోటీలో ఉన్నారు. పంజాబ్‌లో మొత్తం 13 పార్లమెంటరీ స్థానాలు ఉన్న విషయం తెలిసిందే.

# డబుల్ బెడ్రూం ఇండ్లలో వసతులు కరువు

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**



మదనాపురం మండల కేంద్రంలో ఇటీవల లబ్దిదారులకు ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్లలో వసతుల ఏర్పాట్లు కరువయ్యాయని సిపిఎం పార్టీ మధనపూరం మండల కార్యదర్శి వెంకట్రములు అన్నారు. ఆయన ఇండ్లను పరిశీలించి సమస్యలపై మాట్లాడారు. పేరుకు ఇచ్చినాము అన్నట్లుగా వ్యవహరించిన మండల బిఆర్ఎస్ నాయకులు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యే గా ఉన్న దేవరకద్ర నియోజకవర్గలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున ప్రజలు బాత్రూమ్ల ద్వారా వెళ్ళే నీళ్ల కనెక్షన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. తాగునీటికి అక్కడి వాసులు లబోదిబోమంటుంటే వారిపై స్థానిక అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల అంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈనెల మార్చి 7 తారీఖునడు సిపిఐఎం పార్టీ జిల్లా నాయకులు సందర్శించడం జరిగింది. ఆరోజు వచ్చిన సమస్యల మీద స్థానిక ఉన్న ఎమ్మార్వో కి మదనపురం గ్రామ సెక్రెటరీ కి సమస్యను వివరించిన కూడా ఈరోజు నాటికి అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరంగా అదేవిధంగా గురువారం ఎంఆర్ఓ ఫోన్ చేసిన సందర్భంలో మదనపురం గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ తుప్పు పట్టి పోయింది అని సెక్రెటరీ చెబుతున్నారు. కనీసం గ్రామపంచాయతీలో నిధులు లేవని చెప్పడం. తుప్పు పట్టిపోయిన ట్యాంకర్ ని మరమ్మతులు చేయించకపోవడం చాలా విడ్డూరంగా ఉంది. అదేవిధంగా ఈరోజు నాటికి డబుల్ బెడ్ రూమ్ గృహాలలో నివసిస్తున్న ప్రజలకు ఒక్కరోజు కూడా వాటర్ ట్యాంక్ తో వారి దాహాన్ని తడపలేదు. అదేవిధంగా అక్కడ డ్రైనేజీ వస్తా కూడా రోడ్డు మీదనే పారుతుంది. సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుంది అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అధికారులు ప్రజల ఇండ్లను సందర్శించి వసతుల ఏర్పాట్లను కల్పించాలని స్థానిక తహశీల్దార్ అబ్రహాం లింకన్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు కోటకొండ చెన్నయ్య, వెంకటేష్, చిరంజీవి, మొగిలి, సత్యనారాయణ, విష్ణు,ఇండ్ల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పార్శిళ్లు ఇంటి వద్దనే పికప్, డెలివరీ

- ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

**టీ మీడియా, మార్చి 14, హైదరాబాద్ :**



ప్రత్యామ్నాయ ఆదాయం పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో లాజిస్టిక్స్ విభాగ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. వినియోగదారులకు వేగవంతమైన సేవలందించేందుకు త్వరలోనే పార్శిళ్లను ఇంటి వద్దనే పికప్, డెలివరీ చేస్తామని ఆయన చెప్పారు. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్‌ను ప్రారంభించారు. కొత్త కౌంటర్ లో ఒక పార్శిల్ ను బుకింగ్ చేసి రశీదును వినియోగదారుడు శివ కుమార్‌కు ఆయన అందజేశారు. అనంతరం లాజిస్టిక్స్ విభాగ కొత్త లోగో, బ్రోచర్ ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆవిష్కరించారు. పార్శిళ్ల హెూం పికప్, డెలివరీ కోసం వినియోగించే కొత్త వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం తెలంగాణలో అతివేగంగా పార్శిళ్లను డెలివరీ చేసే వ్యవస్థ అని అన్నారు. ప్రతి రోజు సగటున 15 వేల పార్శిళ్లను బట్వాడా చేస్తున్నామని తెలిపారు. ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకోవాలని నిర్ణయించిన సంస్థ.. ప్రైవేట్ మార్కెట్‌కు ధీటుగా లాజిస్టిక్స్ విభాగాన్ని బలోపేతం చేస్తున్నదని తెలిపారు. లాజిస్టిక్స్ సేవలకు సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కోసం కాల్ సెంటర్ నంబర్ 040-69440069 గానీ, https://www.tsrt-clogistics.in వెబ్‌సైట్‌ను గానీ సంప్రదించవచ్చని సూచించారు.

# గ్రూప్-1 దరఖాస్తు గడువు పెంచిన టీఎస్‌పీఎస్సీ

**టీ మీడియా, మార్చి 14, హైదరాబాద్ :**

గ్రూప్-1 పోస్టుల భర్తీకి దరఖాస్తుల గడువును టీఎస్‌పీఎస్సీ మరో రెండు రోజులు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది. దరఖాస్తుల గడువు గురువారంతో ముగియాల్సి ఉండగా.. మరో రెండు రోజుల పాటు దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టులను భర్తీకి ఫిబ్రవరి 19న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నది. అయితే, ఇప్పటి వరకు 2.7లక్షల వరకు అభ్యర్థులు గ్రూప్-1 కోసం దరఖాస్తు చేసుకున్నట్లు టీఎస్‌పీఎస్సీ పేర్కొంది. ఇదిలా ఉండగా.. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21 నుంచి నిర్వహించనున్నట్లు ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.

# తెలంగాణలో పలువురు అధికారుల బదిలీలు

**టీ మీడియా, మార్చి 14, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం పలువురు అధికారులను బదిలీ చేసింది. తాజాగా ప్రణాళిక శాఖ సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ శివలింగయ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా అశ్విని తాజీ వాకడేను నియమించారు. అలాగే విద్య, మౌలిక సదుపాయాల వీసీ, ఎండీగా మల్లయ్య భట్టును ప్రభుత్వం నియమించింది. సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా మల్లయ్య భట్టుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.



# నైతిక విలువలతో పార్టీ ప్రతిష్టిత పెంచాలి

- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశములో బి.అర్.ఎస్ జెడ్పీటీసీ, యంపిటీసీ, కౌన్సిలర్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. మన నియోజకవర్గంలో ఉన్న ఓటర్స్ అందరూ మన అభ్యర్థి నవీన్ రెడ్డి కి మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నవీన్ రెడ్డిని గెలిపించి అదే స్ఫూర్తితో రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్ర ప్రజలకోసం పోషించడం నాకు ఇష్టం అని అన్నారు. స్థానిక సంస్థల హక్కుల కోసం పాటుపడతానని మీరంతా నాకు సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తనకు టికెట్ కేటాయించిన కెసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశములో ఎం.ఎల్.ఎలు కృష్ణమోహన్ రెడ్డి,విజయుడు, ఎం.ఎల్.సి చల్లా వెంకట్ రామి రెడ్డి,మాజీ ఎం.పి రావుల. చంద్రశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ జెడ్పీటీసీ,యంపిటీసీ, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# కార్మిక క్రీడాకారుని దంపతులకు సన్మానం

**టీ మీడియా, మార్చి 14, గోదావరిఖని:**



గోదావరిఖనికి చెందిన ఓ.సి.పి-1 ఈపి ఆపరేటర్ పోతుల చంద్రపాల్-నీనా మార్గరెట్ దంపతులను ఆర్జీ-3, ఏపీఏ అధికారులు, క్రీడాకారులు బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. సెంటినరి కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా మైదానంలోని సి.ఇ.ఆర్ క్లబ్ లో బుధవారం రాత్రి జరిగిన సింగరేణి ఆర్జీ-3 ఏరియా క్రీడా వార్షికోత్సవంలో మేలో ఉద్యోగ విరమణ చేయనున్న ఓ.సి.పి-1 ఈపి ఆపరేటర్ పోతుల చంద్రపాల్-నీనా మార్గరెట్ దంపతులను ఆర్జీ-3, ఏపీఏ అధికారులు, క్రీడాకారులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగి చంద్రపాల్ నటుడిగా, కళాకారుడిగా, క్రీడాకారుడిగా రాణించి సింగరేణి కీర్తి పతాకాన్ని కోల్ ఇండియా స్థాయిలో ఎగురవేశారని, పలు సామాజికాంశాలపై లఘు చిత్రాలు నిర్మించి సమాజాభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. చంద్రపాల్ మన ఉద్యోగి కావడం సంస్థకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమములో ఆర్జీ-3 జిఎం ఎన్. సుధాకర్ రావు, అధికారులు రఘుపతి, రవీందర్ రెడ్డి, పలు కార్మిక సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘ నాయకులు శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి సునీల్ ప్రసాద్, క్రీడా సమన్వయకర్త భూస వెంకటేశ్వర్లుతో పాటు వివిధ క్రీడల కెప్టెన్లు ప్రసాద్, నాగరాజు, శంకర్, సదానందం, శ్రీనివాస్, సంపత్ రాయమల్లు, క్రీడాకారులు, క్రీడామణులు పాల్గొన్నారు. అనంతరం అతిధుల కోరిక మేరకు చంద్రపాల్ ప్రదర్శించిన స్టాండ్‌అప్ కామెడీ అందరిని అలరించి నవ్వుల్లో ముంచెత్తింది.

# పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**



ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల విలేకరుల సమావేశం నిర్వహించిన ఎండి రహమతుల్లా రానున్న రోజుల్లో బిజెపి పతనం ప్రారంభమవుతుందని ఎద్దేవా చేశారు. బుజ్జగింపు హై డ్రామాలు మానుకోవాలని ఇతవు పలికారు. పార్లమెంట్ అభ్యర్థి సిడబ్ల్యుసి వంశీ చందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని తెలిపారు. నాడు జరుగుతున్న తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే ఖాయమని మా ప్రియతమ నేత ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన రానున్న రోజుల్లో బిజెపి నాయకులు ఒక్కొక్కరిగా కాంగ్రెస్కు లో చేరడం ఖాయమని భాజపా తెలంగాణలో తన పట్టు కోల్పోవడం నిశ్చయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైచూర్ పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, నియోజకవర్గం ఇంచార్జ్, తులసి రాజ్ యాదవ్, ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, ఎస్టిడి శ్రీనివాసులు, రామలక్ష్మారెడ్డి, చాపత్త శ్రీనివాస్, గడ్డం శీను, జబ్బార్, సాయి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ దైవం శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వం

- పాల్గొన్న మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**




వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రావుల.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని స్వామీ వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త అయ్యలూరి రఘునాథ శర్మ, పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. హెూమంలో పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సావాల నిర్వాహకులను, పూజారులను సత్కరించారు. రావుల వెంట ఛైర్మెన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,కౌన్సిలర్ ఉంగ్లమ్. అలేఖ్యా తిరుమల్, నందిమల్ల అశోక్, యాదయ్య,బాలయ్య, అమరేందర్ ఉన్నారు.

# వారం క్రితం వరకు డీఎస్పీ

## ఇప్పుడు క్రిమినల్‌గాకటకటాల్లో

- ఫోన్ ట్యాపింగ్ కేసులో పొలిటికల్ లింకులు



**టీ మీడియా, మార్చి 14, హైదరాబాద్ :**
మిస్టర్ ప్రణీత్ రావు. కడక్ ఖాకీ డ్రెస్. వారం క్రితం వరకు డీఎస్పీ హెూదా. ఇప్పుడు క్రిమినల్ మరకతో చంచల్‌గూడ కటకటాల్లో ప్రణీత్‌రావు. ఫోన్ ట్యాపింగ్, రికార్డుల ధ్వంసం కేసులో నాంపల్లి కోర్టు ప్రణీత్‌రావుకు 14 రోజుల రిమాండ్ విధించింది. పోలీసై ఉండి క్రిమినల్ పనులా? సస్పెండెడ్ డీఎస్పీ ప్రణీత్ పోన్ ట్యాపింగ్ వ్యవహారం పొలిటికల్ ప్రకంపనలు రేపుతోంది. తెలంగాణలో మరోసారి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనంగా మారింది. ఫస్ట్ టైమ్ ఓ పోలీస్ అధికారిపై టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసు నమోదయింది. ప్రణీత్‌రావు కథ కటకటాలకు చేరింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పొలిటికల్ లింకుల డొంక కదులుతోంది. ఎవరి కోసం? ఎవరి ఆదేశాలతో?.. ఫోన్ ట్యాపింగ్ ఎపిసోడ్ నడిచింది?. నిజాల నిగ్గు తేలాలంటే ప్రణీత్‌ను మరింత ప్రశ్నించాలి. అందుకోసం కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు పోలీసులు. ఎన్నికల టైమ్‌లో ప్రత్యేక టూల్ తో ప్రతిపక్ష నేతలు సహా పలువురి ఫోన్లను ట్యాప్ చేశారనే అభియోగంతో కేసు నమోదయింది. దుగ్యాల ప్రణీత్ కథ కటకటాలకు చేరింది. ఐతే ఈ కేసులో సంచలనాలు వెలుగుచూస్తున్నాయి. మరింత లోతుగా ఎంక్వయిరీ చేసేందుకు ప్రణీత్‌రావును కస్టడీకి ఇవ్వాలనికోరుతూ పిటిషన్ దాఖలు చేశారు పోలీసులు. ప్రాథమిక విచారణలో సంచలనాలు తెరపైకి వచ్చాయి.
ప్రణీత్ రావు అరెస్టుపై డీసీపీ విజయ్ కుమార్ స్పందించారు. విచారణలో ప్రణీత్‌రావు నేరం అంగీకరించారని తెలిపారు. ప్రణీత్‌రావు పాటు మరికొందరు కలిసి ఎస్ఐబి ఆఫీసులో ఉన్న డేటా ధ్వంసం చేశారని తెలిపారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రహస్యంగా పలువురు ప్రముఖుల ప్రొఫైల్స్‌ను మానిటర్ చేశారని తెలిపారు డీసీపీ. ప్రణీత్‌రావుతో పాటు మరికొందరు కుట్రపూరితంగా వ్యవహరించారని.. కొంతమందితో కలిసి రికార్డ్స్ లో ఉన్న డేటాను తన పర్సనల్ డ్రైవ్‌లో కాపీ చేసుకున్నారని చెప్పారు. తర్వాత కార్యాలయంలో ఉన్న కంప్యూటర్‌లతో పాటు ఎస్ఐబిలో కీలక సమాచారాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. తనతోపాటు మరికొందరి లబ్ది కోసమే ప్రణీత్ డేటా ధ్వంసం చేశాడని వెల్లడించారు డీసీపీ. ప్రణీత్ స్టేట్‌మెంట్ ద్వారా రిటైర్డ్ ఆఫీసర్‌ని విచారించబోతున్నారు పోలీసులు.
ప్రతిపక్ష నేతలు పలువురి ఫోన్లు ట్యాపింగ్ చేసేందుకు ప్రణీత్ అండ్ టీమ్ ప్రత్యేక టూల్స్‌ను వాడినట్టు గుర్తించారు పోలీసులు. కొందరి ఆదేశాలతో రికార్డులు ధ్వంసం చేశారని, కాల్‌డేటాను సాఫ్ట్ కాపీలో సేవ్ చేసి గత ప్రభుత్వ పెద్దలకు రికార్డులు ఇచ్చారని గుర్తించినట్టు సమాచారం. ఇక హార్డ్ డిస్క్‌లను ప్రణీత్ ధ్వంసం చేసినట్టు నిర్ధారించారు పోలీసులు. ఎవరి ఆదేశాలతో ఇదంతా చేశారని తేల్చడానికి ప్రణీత్ కాల్‌డేటాపై ఫోకస్ పెట్టారు పోలీసులు.
ఎన్నికల సమయంలో నగదు లావాదేవీలకు సంబంధించి ప్రణీత్ కీలక పాత్ర పోషించినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా పట్టుబడిన ప్రతిపక్షాల డబ్బు కు సంబంధించిన కాల్ రికార్డింగ్స్ మొత్తం కూడా ప్రణీత్రావు సేవ్ చేసినట్టు సమాచారం. ఎన్నికల టైమ్‌లో పార్టీలకు ఫండింగ్ ఇచ్చిన రియల్టర్ల కాల్స్‌ను కూడా ప్రణీత్‌రావు ట్యాప్ చేసినట్టు తేలింది. పొలిటికల్ లీడర్లు..రియల్టర్లు.. సహా పోలీస్ ఉన్నతాధికారుల కాల్స్‌ను కూడా ట్యాపింగ్ చేసిన ప్రణీత్..ఆ రికార్డ్స్ అన్నింటిని ధ్వంసంచేశారని తెలుస్తోంది.
ఎవరి కోసం..ఎవరి ఆదేశాలతో ప్రణీత్ అండ్ కో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు? అనే పాయింట్‌పై వైడ్ యాంగిల్‌లో ఎంక్వయిరీ కొనసాగుతోంది. ప్రణీత్ వెనకాల ఉండి కథ నడిపించిన అధికారుల పాత్ర పైన కూడా ఫోకస్ పెట్టారు పోలీసులు . పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎప్పుడు లేని విధంగా మొదటిసారిగా డీఎస్పీ స్థాయి అధికారిపై టెలిగ్రాఫ్ యాక్ట్ కేసు ఫైల్ చేశారు. ఇప్పటికే పక్కా సమాచారం సేకరించిన పోలీసులు. పక్కా ఆధారాల కోసం అన్వేషిష్తున్నట్టు తెలుస్తోంది. ప్రణీత్ రావు అరెస్టుతో అలర్ట్ అయిన పలువురు మాజీ అధికారులు ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు తెలుస్తుంది. ప్రణీత్‌రావు టీం లో ఉన్న 30 మంది సభ్యులను ఇప్పటికే ప్రత్యేక బృందం గుర్తించింది

## ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన టీఆర్ఆర్ ఫౌండేషన్



**టి మీడియా, మార్చి 14, జిన్నారం :**
జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుండి జీవిస్తున్న శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి రెండు కాళ్లు సరిగ్గా లేకపోవాడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చాడు. అయితే ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం డబ్బులు లేకపోవాడంతో ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు బుధవారం రాత్రి శ్రీనివాస్ రెడ్డిని వాళ్ళ ఇంట్లో కలిసి తన ఆరోగ్య గురించి తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అలాగే ఎలాంటి ఇబ్బంది కలిగిన తమని కొరమణి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు టీ. రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక క్రీడాకారుడు చంద్రపాల్ దంపతులకు సన్మానం



**టి మీడియా, మార్చి 14, గోదావరిఖని :**
గోదావరిఖనికి చెందిన ఓ.సి.పి-1 ఈపి ఆపరేటర్ పోతుల చంద్రపాల్-నీనా మార్గరెట్ దంపతులను ఆర్జీ-3, ఏపీఏ అధికారులు, క్రీడాకారులు బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. సెంటినరి కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా మైదానంలోని సి.ఇ.ఆర్ క్లబ్ లో బుధవారం రాత్రి జరిగిన సింగరేణి ఆర్జీ-3 ఏరియా క్రీడా వార్షికోత్సవంలో మేలో ఉద్యోగ విరమణ చేయనున్న ఓ.సి.పి-1 ఈపి ఆపరేటర్ పోతుల చంద్రపాల్-నీనా మార్గరెట్ దంపతులను ఆర్జీ-3, ఏపీఏ అధికారులు, క్రీడాకారులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగి చంద్రపాల్ నటుడిగా, కళాకారుడిగా, క్రీడాకారుడిగా రాణించి సింగరేణి కీర్తి పతాకాన్ని కోల్ ఇండియా స్థాయిలో ఎగురవేశారని, పలు సామాజికాంశాలపై లఘు చిత్రాలు నిర్మించి సమాజాభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. చంద్రపాల్ మన ఉద్యోగి కావడం సంస్థకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమములో ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర్ రావు, అధికారులు రఘుపతి, రవీందర్ రెడ్డి, పలు కార్మిక సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘ నాయకులు శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి సునీల్ ప్రసాద్, క్రీడా సమన్వయకర్త భూస వెంకటేశ్వర్లుతో పాటు వివిధ క్రీడల కెప్టెన్లు ప్రసాద్, నాగరాజు, శంకర్, సదానందం, శ్రీనివాస్, సంపత్ రాయమల్లు, క్రీడాకారులు, క్రీడామణులు పాల్గొన్నారు. అనంతరం అతిథుల కోరిక మేరకు చంద్రపాల్ ప్రదర్శించిన స్టాండ్అప్ కామెడీ అందరిని అలరించి నవ్వుల్లో ముంచెత్తింది.



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన అసత్య ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ అధినేత డా.విశారదన్ మహరాజ్ పై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన అసత్య ఆరోపణలు అనుచిత వాక్యాలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహనీయుల ఉద్యమానికి జీవం పోసిందే డా.విశారదన్ ఆయన 15 సంవత్సరాల ఉద్యమం ద్వారా మహనీయుల ఆలోచన విధానాన్ని మూడున్నర కోట్ల మందికి పరిచయం చేయడం జరిగింది. ఆ విధంగా మహనీయుల ఉద్యమాన్ని తీసుకెళుతున్న విశారదన్ ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యక్తిగతంగా కుటుంబం పై అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఖండిస్తుంది. ఏనాడూ మహనీయుల ఆలోచన విధానాన్ని, పట్టించుకోకుండా, పక్కనపెట్టి కేవలం తన వ్యక్తిగత గుర్తింపు కోసం పని చేస్తూ బహుజన వాదాన్ని, మహనీయుల ఆలోచన విధానాన్ని తప్పుదోవ పట్టిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ వెంటనే రాజకీయాలనుండి తప్పుకోవాలి కోరారు.

## ఉపాధ్యాయుల ఒకరోజు జీతం కోత

**టీ మీడియా, మార్చి 14, ఓదెల :**
ట్రైన్ తో ముడిపడి ఉన్న స్కూలు లు, ట్రైన్ వచ్చిన సమయానికి మాత్రమే ఉపాధ్యాయులు క్లాస్కు రావడం జరుగుతుంది, అదే తంతుగా కొనసాగుతున్న వ్యవహారం. పెద్దపెల్లి జిల్లా,ఓదెల మండలం లోని పలు పాఠశాల లో ఆకస్మిక తనిఖీ, చేసిన, జిల్లా విద్యాధికారి మాధవి, గత కొద్ది రోజులుగా, సమయపాలన పాటించడం లేదు అని ఫిర్యాదు చేయగా, జిల్లా విద్య అధికారి,దృష్టికి రావడంతో ఫిర్యాదు మేరకు సీపీస్ పోత్కపల్లి, జెడ్ పి హెచ్ ఎస్ పోత్కపల్లి, జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, ఎంపీపీఎస్ సి కాలనీ ఓదెల,ఎంపీపీస్, తారకరామ కాలనీ,ఎంపియుపిఎస్ గోపారపల్లి, ఎంపీపీఎస్ కొలనూర్, పాఠశాల లను సందర్శించిన సందర్భములో సమయ పాలనా పాటించని ఉపాధ్యాయులకు అటెండెన్స్ రిజిస్టర్ లో ఆబ్సెంట్ మార్క్ చేసినారు,ఒక రోజు జీతం నిలిపివేయవలసినది గా ఎంఈఓ ని ఆదేశించడం అయినది.

## గ్రాన్యూల్స్ పారిశ్రామిక వారు ప్రజల ప్రాణాలతో చెలగాటం.?

- కంపెనీ గేటు ముందు ట్రక్కులు మరియు టాంకర్లు
- వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని ట్రాఫిక్ అధికారులు




**టీ మీడియా, మార్చి 14, గుమ్మడిదల :**
గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో అనేక పరిశ్రమలు ఉన్న సంగతి తెలిసిందే. కానీ అందులో గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారు భరితెగించి ప్రజల అసౌకర్యాన్ని కోరుతూ వారికి అనేక ఇబ్బందులను కొని తెస్తున్నారు.! పటాన్ చెరు నుండి బొంతపల్లి కమాన్ వద్దకు ప్రతినిత్యం ప్రజలు ప్రయాణం చేస్తారు,అందులో బడికి వెళ్లే విద్యార్థులు,కాలేజీకి వెళ్లే విద్యార్థులు ముఖ్యంగా పరిశ్రమల నుండి పని ముగించుకుని వెళ్లేవారు ఎక్కువ అయితే బొంతపల్లి గ్రాన్యుల్స్ యూనిట్ పరిశ్రమకు వచ్చిన లారీ ట్రక్కులు మరియు వాటర్ ట్యాంకర్లు పరిశ్రమకు పార్కింగ్ ఏరియా లేకపోవడంతో ఆ ట్రక్కులన్నీ రోడ్డుపై నిలుపుతున్నారు అందువలన ప్రయాణం చేసే ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా మారింది ఇరువైపులా వాహనాలు ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ అధికారులు గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ బొంతపల్లి పై తగిన చర్యలు తీసుకోవాలని తక్షణమే వాహనాలను నిలిపివేయకుండా చూడాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.



## జిల్లా అభివృద్ధికి కృషి చేస్తాను

- జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వనపర్తి లోని అభివృద్ధి చేయాల్సిన కార్యక్రమాలపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రోడ్డు వెడల్పు ను, రైల్వే లైన్ కావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు, ఫారెస్ట్ యూనివర్సిటీ కి ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రముఖులు విగ్రహాలను ఏర్పాటు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఇతర నియోజకవర్గ ఎమ్మెల్యే లతో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కి సంబంధించి చర్చించి రావాల్సిన నిధుల గురించి, ప్రాజెక్ట్ ల గురించి కృషి చేస్తాను అని చెప్పడం జరిగింది. వ్యవసాయ, సాగునీటి, విద్యుత్ అభివృద్ధి కి కృషి చేస్తాం అన్నారు. వనపర్తి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళడానికి ఇంకా కొత్త బస్సులు రావడానికి ప్రయత్నం చేస్తాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్, బి కృష్ణ, మత్స్య కార్మిక జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, సేవాదళ్ జానకి రాములు,కమ్మర్ మియా, రాగి వేణు, పెంటన్న, మైనారిటీ సెల్ సమద్, పరుశరామ్, భాస్కర్, ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, దిలీప్, చరణ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ
- బిజెపి నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు సంద వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కోసమై మార్చి 16వ తేదీన నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న విజయ సంకల్ప సభ కు వనపర్తి మండలంలోని బూతు కమిటీ, మండల, జిల్లా స్థాయి నాయకులు బిజెపి సానుభూతిపరులు వివిధ వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా హాజరై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి సీనియర్ నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా మొదటి జాబితాలోని చోటు సంపాదించుకున్న భరత్ ప్రసాద్ గెలుపు కోసమై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాగర్ కర్నూల్ సభకు రావడం జరుగుతుందని వనపర్తి నియోజకవర్గ నుండి అదేవిధంగా వనపర్తి మండలం నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లి నాగర్ కర్నూల్ పార్లమెంటులో బిజెపి తప్ప ఏ పార్టీ గెలుపు దరిదాపుల లేదని తెలియజేయాల్సిన అవసరం ఉందని దానికి మండలంలోని అన్ని స్థాయిల నాయకులు కృషిచేసి పెద్ద సంఖ్యలో సభకు హాజరయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కడుకుంట్ల గ్రామానికి చెందిన గోపులాపురం వెంకటేష్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. వెంకటేష్ యాదవ్ కు జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సీనియర్ నాయకుడు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి బిజెపి కండువా వేసి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, మాచి మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్, నాయకులు బాలరాజు, పోతు శ్రీనివాసులు, శ్రీనివాసులు గౌడ్, సుదర్శన్, రాజేష్, రాజేందర్, మల్లేష్, బాలరాజు, రాము, అంజి, బీసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

- అభిమానుల ప్రేమలో తడిసి ముద్దయిన నీలం మధు
- భారీగా హాజరైన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు

**టి మీడియా, మార్చి 14, పటాన్ చెరు :**
పటాన్ చెరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు నీలం మధు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నీలం మధు జన్మదిన సందర్భంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయం లో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తన తల్లి తండ్రులు కీ.శే నీలం రాధమ్మ- నిర్మల్ సమాధుల వద్ద నివాళులు అర్పించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వేదిక మీదకు చేరుకుని భారీగా తరలివచ్చిన అభిమానుల హర్షద్వానాల నడుమ నీలం మధు ముదిరాజ్ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేట, దుబ్బాక,మెదక్, గజ్వేల్, సంగారెడ్డి, పటాన్ చెరు, నర్సాపూర్ నియోజకవర్గాలలో ఉన్న నీలం అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. నీలం మధు జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు, కర్ధనూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు వికలాంగులకు ఎన్ఎంఆర్ యువసేన తరపున నాలుగు చక్రాల ఎలక్ట్రికల్ స్కూటీ లను నీలం మధు చేతుల మీదుగా అందచేశారు. ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయ ప్రాంగణంతో పాటు పలు చోట్ల రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్త దానం చేశారు.

**సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం..**

నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా తన అభిమానులతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పాలనకు మద్దతుగా తాము తమ కుటుంబ సభ్యులతో పాటు ఒక్కొక్కరం ఐదు కుటుంబాలతో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయిస్తామని ప్రమాణం చేసి సంతకం చేశారు. పార్లమెంట్ ఎన్నికల వరకు అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించే దిశగా అడుగులు వేస్తామని నీలం మధు అభిమానులు, ఎన్ ఎం అర్ యువసేన సభ్యులు తెలిపారు.

**మీ అభిమానానికి ఋణపడి ఉంటా : నీలం మధు**

ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని తనను కలిసిన అభిమానులకు, వివిధ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి నీలం మధు ముదిరాజ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.మీరు తన పై చూపెడుతున్న ఆదరాభిమానాలు ప్రేమ, ఆప్యాయతలు జీవితంలో మర్చిపోలేనని, నన్ను నమ్మి నాతో అడుగు వేస్తున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తన జన్మ దిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులకు నా అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటానని అందరి సహకారంతో మున్ముందు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు. తన అభిమానులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు గెలుపొందే విధంగా తన అభిమానులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన యువ నాయకుడు పృథ్వీరాజ్



**టి మీడియా, మార్చి 14, పటాన్చెరు :** పటాన్చెరు పట్టణంలోని లయన్స్ క్లబ్ లో లయన్ మెంబర్స్ ఆధ్వర్యంలో పృథ్వీరాజ్ పుట్టినరోజు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. అలాగే పటాన్చెరువు పట్టణంలో పాదాచారుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాలను దేవేందర్ రాజు గారితో కలిసి ప్రారంభించిన పృథ్వీరాజ్ ఈ కార్యక్రమంలో మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నివర్తి దేవ్ ఎం డి ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పని వేళలు మార్చాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

**అధికారులకు మెమొరండం అందజేత**



**టీ మీడియా, మార్చి 14, రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ సివిల్ ఆఫీస్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళల ను ఎండాకాలం ఎండల ను దృష్టిలో పెట్టుకొని మార్చాలని ఎస్ సి సి డబ్ల్యూ యు - ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం ఆర్కెపి డిప్యూటీ ఎస్ఇ సివిల్ అధికారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.బ్రహ్మానందం మాట్లాడుతూ మందమర్రి డివిజన్ పరిధిలోని ఆర్కెపిలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం లాగే డ్యూటీ టైం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్మికులకు డ్యూటీ టైం మార్చలని కోరుతున్నాం. అలాగే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వేడి నుండి కార్మికులు తట్టుకోవడం కొరకు ఓ.ఆర్.ఎస్, ప్యాకెట్స్, మజ్జిగ ప్యాకెట్లు సింగరేణి యాజమాన్యమే పంపిణీ చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ప్రాణాలను ఎండ నుండి రక్షించాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జి మల్లేష్, కందుల వెంకటేష్, మహేష్, సాయి కిరణ్, రాణి, సునీత, శారద పాల్గొన్నారు.

## వికలాంగులకు రోస్టర్ పాయింట్ ను పదికి తగ్గించాలి

**- ప్రిన్సిపల్, సెక్రటరీకి వినతి పత్రం అందజేత**



**టీ మీడియా, మార్చి 14, రామకృష్ణాపూర్ :**
దివ్యాంగులకు ఉద్యోగాల భర్తీలో రోస్టర్ పాయింట్ 56వ స్థానంలో కేటాయించడం వల్ల 1993 నుండి శారీరక దివ్యాంగులకు తీరని అన్యాయం జరుగుతుందని వెంటనే శారీరక దివ్యాంగులకు కేటాయించిన రోస్టర్ పాయింట్ ను 10 కి తగ్గించి న్యాయం చేయాలని మహిళ, శిశు, దివ్యాంగుల,సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ , సెక్రెటరీ వాకాటి కరుణ ఐఏఎస్ ను గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన సెక్రటరీ రోస్టర్ ను ఎవరు చూస్తున్నారో తెలుసుకొని సంబంధిత శాఖ అధికారుల ద్వారా సమీక్షించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, దురిశెట్టి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రుణాలు ఇవ్వడం బ్యాంకర్లు సామాజిక బాధ్యతగా గుర్తించాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**టీ మీడియా, మార్చి 14, హైదరాబాద్ :**
రుణాలు ఇవ్వడం బ్యాంకర్లు సామాజిక బాధ్యతగా గుర్తించాలి. వ్యవసాయం, హౌసింగ్, విద్యా రుణాలకు బ్యాంకర్లు ప్రాధాన్యతగా తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని ఓ ప్రైవేటు హెూటల్లో నిర్వహించిన స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రైతులు, నిరుద్యోగులకు రుణాల ఇచ్చే విషయంలో బ్యాంకర్లు ఆస్తులను తప్పనిసరిగా తాకట్టు పెట్టుకోవడం సరైంది కాదన్నారు. వ్యాపారంలో విఫలమైన ఈము రైతులకు రుణాల చెల్లింపులో వన్ టైం సెటిల్మెంట్ చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అధిక రుణాలు ఇవ్వాలని సూచించారు. రానున్న ఐదు సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాల మహిళలకు లక్ష కోట్ల రుణాలు ఇస్తామని చెప్పారు. మహిళలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల డబ్బులను బ్యాంకర్లకు ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం. బ్యాంకర్లు వ్యాపారాలను ప్రోత్సహించండి. రాష్ట్రంలో అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

## మున్సిపాలిటీలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన :- చైర్ పర్సన్ జంగం కళ



**టీ మీడియా, మార్చి 14, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని రెండో వార్డు జ్యోతి నగర్ చర్చి లైన్ లో రెండు లక్షలతో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ జంగం కళ , వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, కమిషనర్ మురళీకృష్ణ లు కొబ్బరికాయలు కొట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి చేస్తున్న అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్డు పనులు ప్రారంభించామని ,రానున్న రోజుల్లో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేరవేగంగా జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పిసిసి జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి, వొడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ గోపతి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంపిటిసి పుల్లూరి కళ్యాణ్, కౌన్సిలర్ పనస రాజు, ఆకుల రాజన్న, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.